# సొత్తు కోసమే వృద్ధ దంపతుల హత్య

దువ్వాడ-నవభూమి :దువ్వాడ సమీపాన గల రాజీవ్ కాలనీలో వారం కిందట జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసుని పోలీసులు ఛేదించారు. మహిళ మెడలోని ఆభరణాలను దొంగిలించేందుకు ఆమెతో సన్నిహిత సంబం?ధం కలిగిన వ్యక్తే హత్యకు పాల్పడినట్టు నిర్ధారించారు. నిందితుడి నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, రూ.4.18 లక్షల నగదు, హత్యకు వాడిని కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీస్ కమిషనరేట్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ శంఖబ్రతబాగ్చి దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.గంపల యోగేంద్రబాబు (66), ఆయన భార్య లక్ష్మి (58) కలిసి దువ్వాడలోని రాజీవ్‌కాలనీలో సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఒడిశా రాష్ట్రం పూరీకి చెందిన ప్రసన్నకుమార్‌మిశ్రా (58) కూడా వారి ఇంటికి సమీపంలోనే నివాసం ఉండేవాడు. పక్కపక్క ఇళ్లు కావడంతో ప్రసన్నకుమార్‌మిశ్రా భార్య, గంపల లక్ష్మి స్నేహంగా ఉండేవారు. కొవిడ్ సమయంలో ప్రసన్నకుమార్‌మిశ్రా భార్య మరణించడంతో అతను ఇల్లు ఖాళీ చేసి ద్వారకా నగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఒక డార్మెటరీలో ఉంటున్నాడు. రాజీవ్ కాలనీలో ఉన్నప్పుడే ప్రసన్నకుమార్‌మిశ్రాకు గంపల లక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆ సంబంధం కొనసాగిస్తూ వచ్చారు. ప్రసన్నకుమార్




మిశ్రాకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పులు చేసేశాడు. వాటిని తీర్చేందుకు ఆభరణాలు ఇవ్వాల్సిందిగా లక్ష్మిని కోరగా, ఆమె నిరాకరించింది. దీంతో ఆమెను చంపేసి ఆభరణాలను తీసుకువెళ్లాలని ప్రసన్నకుమార్‌మిశ్రా పథకం రచించాడు.

# ఆత్మకూరు సీఎం పర్యటనను అడ్డుకుంటాం

**హామీలు నెరవేర్చే అంతవరకు..**

**ఆర్ పిఐ పార్టీ పోరాటం చేస్తుంది**

**ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం**




**నెల్లూరు,ఏప్రిల్ 29, (నవభూమి):**రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుం ఎడానే నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంటామని.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు హెచ్చరించారు.ఆర్.పి.ఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 8నెలలు గడుస్తున్నప్పటికీ.. సూపర్ సిక్స్ హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని.. కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.సూపర్ సిక్స్ పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ మొఖం పెట్టుకొని.. ఆత్మకూరు పర్యటనకు వస్తున్నారో.. ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.కనీసం ఎమ్మెల్యేలు కూడా ఆయా నియోజకవర్గాలలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. ఆదాయం వచ్చే పనులో శ్రద్ధ పెడుతున్నారని విమర్శించారు. ఆయా నియోజకవర్గాలలో దళితుల సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగించాలని.. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్.పి.ఐ పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన అడ్డుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దుంపల సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వలిలో ఘనంగా పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర

**భారీ అన్నదానం పాల్గొన్న వందలాదిమంది భక్తులు**





**దెందులూరు మే 4 నవభూమి :**చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం కొవ్వలి గ్రామ దేవత పుంతలో ముసలమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగి ముగిశాయి. అమ్మవారిని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పుంతలో ముసలమ్మ తల్లి ఆలయ ధర్మకర్త ఆలపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆలయ ధర్మకర్త పాలపాటి రామకృష్ణ, మల్లవరపు రంగారావు, సాగునీటి సంఘం అధ్యక్షులు నేర్సు వెంకటరమణ, గోదావరి కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వెలమాటి రామచంద్ర ప్రసాద్,(రాంబాబు), గుత్తా రాజా, వెలమాటి బుడ్డీలు, వడ్లపట్ల పండు, గారపాటి శ్రీను, వడ్లపట్ల బాచి, గారపాటి రామకృష్ణ, బలుసు శ్రీనివాసరావు, జి. వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెరుగుగూడెంలో శ్రీ దక్షిణ ముఖ విఘ్నేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమం

**ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని**





**దెందులూరు మే 4 నవభూమి** :దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామంలోని శ్రీ దక్షిణ ముఖ విఘ్నేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా కనుల పండుగగా గత రెండు రోజులుగా అగ్ని హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వహించారు. విఘ్నేశ్వర స్వామిని టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య, గ్రామ సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణతో పాటు పలువురు స్వామివార్లను దర్శించుకున్నారు. విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పున ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పునప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు కు ఆలయ కమిటీ సభ్యులు ఆలయం మర్యాదలతో షాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెరుగు గూడెం విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది భక్తులు పెద్ద ఎత్తున విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షికి ఘననివాళులు

**◆ మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేది చేసి చూపించిన గొప్ప వ్యక్తి భగీరథ మహర్షి**

**అనంతపురం, మే 04 నవభూమి :**శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ దగ్గర గల కేర్ క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా కేర్ %డ% క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామని, జిల్లా ప్రజలు అందరికీ భగీరథ మహర్షి జయంతి మహెూత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేదానికి భగీరథ మహర్షి ఒక ఉదాహరణ అని అన్నారు. మన జిల్లాకు అది వర్తిస్తుందని, కరువు జిల్లా, తక్కువ వర్షంపడే ప్రాంతం అయినా కూడా ప్రభుత్వం నుంచి చేస్తున్న ప్రయత్నాలు అయిన ఉపాధి హామీ పథకం, జల్ శక్తి అభియాన్, లాంటి పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేస్తున్నామన్నారు. అందరూ మంచినీరు, తాగనీటిపై జవాబుదారీగా ప్రవర్తించాలన్నారు.నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో భగీరథ ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి : ఎంపీ అంబికా లక్ష్మినారాయణ.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ భగీరథ జయంతి సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఉన్న సగర ఆత్మీయ బంధువులకు శు భాకాంక్షలు తెలిపారు. భగీరథుడు ఎలాంటి ప్రయత్నాలు చేపట్టారు అనేది గుర్తుంచుకోవాలని, కరువు సీమలో నీటి కోసం తన శక్తి వంచన లేకుండా ధారపోసి భూమి లోపల నుంచి నీటిని తీసుకువచ్చి అపర భగీరథ ప్రయత్నం గురించి మనం మాట్లాడుకుంటామని, ఎంత కష్టంతో కూడుకున్నదైనా సాధించేందుకు మొక్కువోని దీక్షతో ప్రపంచంలోనే మానవాళికి ఉపయోగపడేటువంటిది భగీరథ ప్రయత్నంగా మనం భావించాలన్నారు. అలాంటి నీటి వనరులను గుర్తించి బయటకు తీసుకువచ్చి మనందరికీ స్ఫూర్తిదాయకమైనటువంటి, కఠోరమైనటువంటి శక్తిని చూపించిన మహానుభావుడుగా భగీరథ మహర్షి మనందరి



హృదయాలలో నిలిచిపోయారన్నారు. భగీరథ మహర్షి ప్రయత్నాలను ఎలా సఫలీకృతం చేసారో అలాంటి ప్రయత్నాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని, భగీరథ ప్రయత్నంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. భగీరథ మహర్షి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, మనందరికీ ఉండాలని ఆశిస్తున్నామన్నారు.లిరాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని, ఏ పని తలపెట్టినా ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని అన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం అద్దె భవనం

# అధికార పార్టీకి సొంత భవనం

**మాడుగుల మే 4 నవభూమి :**జిల్లా కలెక్టర్ కార్యాలయమే అద్దె భవనంలో నడుస్తుంటే అదికార పార్టీకి మాత్రం జిల్లా కలెక్టర్ సొంత భవనానికి స్థలం కేటాయించి తను దైవ భక్తి ని చాటుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.వెంకన్న పేర్కొన్నారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి విభజన జరిగి సుమారు నాలుగు సంవత్సరాలు కావస్తున్న జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు ఒక్క సొంత భవనానికి కూడా స్థలం లేదని , అదికార పార్టీ కి మాత్రం రెండు వేలు రూపాయలకే 33 సంవత్సరాలకు లీజుకు భూమి కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు.అనకాపల్లి మండలం కొత్తూరు రెవెన్యూ సర్వే నెంబర్ 608-10 లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని సంవత్సరానికి రెండు వేలకు 33 సంవత్సరాలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం తప్పు పడుతుందని తెలిపారు.ఈ లీజు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం గాని, ఎస్పి కార్యాలయం, జిల్లా కోర్టు,రిజిస్టర్ ఆఫీస్, బీసీ,ఎస్సీ వెల్ఫేర్ అన్ని రకాలు ఆపీసులు నేటికీ సొంత స్థలాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వ శాఖలకు జిల్లాస్థాయి కార్యాలయాలకు నిర్మించుకోవడా నికి ఎటువంటి ప్రభుత్వం స్థలం కేటాయించని జిల్లా కలెక్టర్ టిడిపి ప్రభుత్వం,వచ్చిన ఏడు నెలలోనే ఆగమేఘాల మీద తుంపాల రెవెన్యూలో 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కారు చౌకగా కట్ట బెట్టేసారని తెలిపారు ప్రభుత్వ భూములు కాపాడ వలసిన వాళ్లే రాజకీయ పార్టీలకు ఆపీసులు పేరుతో విలువైన స్థలాలను కాజేయాలని చూడటం సరైంది కాదన్నారు, వెంటనే ఈ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సంప్రదాయం



కొనసాగితే ప్రతి రాజకీయ పార్టీ ఇదే పద్ధతిని అనుసరిస్తారని అప్పుడు ప్రభుత్వ స్థలాలే లేకుంటే పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కనీసం రెండు సెంట్లు నివాస స్థలం ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వం తన సొంత పార్టీకి ఏ విధంగా స్థలాలను,కేటాయింపు చేసుకుం టారని ప్రశ్నించారు. ఇప్పటికైనా తన సొంత లాభం మానుకొని ప్రజల కోసం ఆలోచించాలని హితవు పలికారు. లేదంటే ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ అనకాపల్లి భాద్యతలు తీసుకున్న తరువాత భూకబ్జాలు పెరిగి పోయాయని తెలిపారు ప్రతి సోమవారం స్పందనలో వచ్చిన పిటిషన్లు 90 శాతం పరిష్కారం కావడం లెదన్నారు నాన్ షెడ్యూల్డ్ ఎరియా వందలాది ఎకారాలు గిరిజనులు భూములు కబ్జాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతూ కలెక్టర్ ఆపీసు చుట్టూ తిరుగుతున్న కనీసం పట్టించుకోవడం లెదన్నారు. గతంలో అనేక మండలాల్లో పట్టాలు ఇచ్చిన భూములు అయిన ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయలెక పోయారని తెలిపారు, అదికార పార్టిలకు దైవ భక్తిని చాటుకున్న ఎంతో మంది కలెక్టుర్లు కాలగర్భంలో కలిసి పోయారని నిసపక్ష పాతంగా ప్రజలు సేవలు అందించాలని అదికార పార్టికి కేటాయింపు చేసిన స్థలాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# పటిష్ట బందోబస్తు పరిశీలించిన ఎస్పీ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళ కళాశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి ఐఏఎస్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ లు సందర్శించారు. కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ యుజి పరీక్షా కేంద్రలను తనిఖీ చేసినారు. అభ్యర్థి అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని, విద్యార్థులను తనిఖీ చేసే విధానాన్ని, సీసీ కెమెరాలు అనుసంధానించిన విభాగాన్ని పరిశీలించారు. అబ్జర్వర్లు, కోఆర్డినేటర్ల లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి విద్యార్థులకు చేసిన ఏర్పాట్ల గురించి, పరీక్ష విధానాల గురించి చర్చించారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నీట్ యూజీ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళ కళాశాలలో మొత్తం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు



చేయడం జరిగిందన్నారు. వీటిలో మొత్తం 416 మంది విద్యార్థులను నేషనల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ టెస్ట్ రాయటానికి కేటాయించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా సంచరించకుండా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (144 సెక్షన్) విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష సెంటర్ వద్ద డి.ఎఫ్.ఎమ్.డి లు, హెచ్.ఎఫ్.ఎం.డి లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క అభ్యర్థిని బీడీ టీమ్ తో తనిఖీ చేయించడం జరిగిందన్నారు. హాల్ టికెట్ లు, అడ్మిట్ కార్డులు ఉన్న అభ్యర్థులను ఎగ్జామినేషన్ సెంటర్లోకి అనుమతించడం జరిగిందన్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జే .వెంకట మురళి ఐఏఎస్ తో కలిసి అభ్యర్థి అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని, విద్యార్థులను తనిఖీ చేసే విధానాన్ని, సీసీ కెమెరాలు అనుసంధానించిన విభాగాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అబ్జర్వర్లు, కోఆర్డినేటర్ల లతో విద్యార్థులకు చేసిన ఏర్పాట్ల గురించి, పరీక్ష విధానాల గురించి చర్చించడం జరిగిందన్నారు. పరీక్ష ముగిసిన అనంతరం పేపర్లను తరలించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను ఏర్పాటు చేశామన్నారు.

# ముఖ హాజరు మాయాజాలం.. విధులకు ఎగనామం

**ఒంగోలు-నవభూమి :** జిల్లాలో వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది ముఖ హాజరు (ఎఫ్ఆర్ఎస్)లో చోటుచేసుకున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై దృష్టి పెట్టింది. అందులో భాగంగా మెడికల్ ఆఫీసర్లు, వైద్యాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనిచేసే చోట ముఖ ఆధారిత గుర్తింపు యాప్ (ఎఫ్ఆర్ఎస్)ను అందుబాటులోకి తెచ్చింది. దాని ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ముఖహాజరు వేయాల్సి ఉంది. ఆ ఎఫ్ఆర్ఎస్ కూడా ఎక్కడ వేసింది కూడా తెలిసే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. అయితే ప్రస్తుతం ఎక్కువ మంది ఐఫోన్లను వినియోగిస్తుండటం, ఆ యాప్ అందులో పనిచేయకపోవడం కలిసొచ్చింది. ఆ యాప్ కేవలం ఆండ్రాయిడ్ ఫోన్లలో మాత్రమే పనిచేస్తుంది.ఐఫోన్ల ద్వారా ట్యాంపరింగ్ఆండ్రాయిడ్ ఫోన్లు కాకుండా ఎక్కువమంది ఐఫోన్లు వాడటం ద్వారా ముఖహాజరును ట్యాంపరింగ్ చేశారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్రస్థాయిలో అధికారులు గుర్తించడంతో కలకలం రేగింది. పనిచేసే వైద్యశాలకు ఎప్పుడు వెళ్లినా సరే ఐఫోన్‌లో ఎంత సమయం పెట్టుకుంటే ఆ సమయంలోనే విధుల్లో పాల్గొన్నట్లు చూపిస్తుంది. అలాగే ఇంతకాలం కొందరు హాజరు వేస్తూ విధులకు మాత్రం డుమ్మా కొడుతు న్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**దెందులూరు మే 4 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏలూరు తాలుకా యూనిట్ ఎన్నికలు స్థానిక జిల్లా కార్య క్రమంలో నిర్వహించుట జరిగింది. నామినేషన్లు, పరిశీలన, ఉపసంహారాల అనంతరం కార్యవర్గం ఏక గ్రీవంగా ఎన్నికమైనది.ఎన్నికల అధికారిగా వై శ్రీనివాసరావు సహా ఎన్నికల అధికారిగా జె. గోవిందరావు వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా జంగారెడ్డిగూడెం యూనిట్ కార్యదర్శి కే. ఫణింద్ర విచ్చేసారు.జిల్లా అధ్యక్షులు శ్రీ . మాదిరెడ్డి రాము మరియు కార్యదర్శి ఎన్ . ఎస్.వి రామకృష్ణ ఉపాధ్యక్షులు నల్ల అప్పారావు ఆధ్వర్యంలో తాలూకా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఎన్ని కైనా కార్య వర్గాన్ని పూలమాలతో సత్కరించారు. ప్రభుత్వం వెంటనే ఐ . ఆర్ ఇవ్వాలని, డీ ఎ ప్రకటించాలని జ్యూడిషల్ పీ ఆర్ సీ కమిటీ వెయ్యాలని, ఉద్యోగ ఉపాధ్యాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమావేశం కోరింది.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రెసిడెంట్ టి నీలిమా దేవి కార్యదర్శి ఏ గోపాలకృష్ణ ట్రెజరర్ జి డెల్ ఫిన్: అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ నరేష్ కుమార్ , విజయ శ్యామల సుభాషిని మీనా కుమారి తదితర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మైసూరు దత్త పీఠం తరహాలో బొమ్మేపర్తి ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలి

**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**బొమ్మేపర్తిలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న దగ్గుపాటి**



**అనంతపురం మే 04నవభూమి :**మైసూరు దత్త పీఠం తరహాలో బొమ్మేపర్తిలో ఉన్న ఆశ్రమాన్ని కూడా అభివృద్ధి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కోరారు. రాప్తాడు మండలం బొమ్మేపర్తిలోని జయలక్ష్మిపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట, నరహరి వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మి మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మైసూర్ లోని దత్త ఆశ్రమాన్ని తాను సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికం మరోవైపు ఆహ్లాదంతో కూడిన మైసూర్ దత్త ఆశ్రమం తరహాలోనే బొమ్మేపర్తిలో కూడా ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం స్వామి వారు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశీర్వదించారు.

# నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్య అందించటమే ధ్యేయం

**రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**నెల్లూరు,మే 4,(నవభూమి):**నెల్లూరు నగరంలోని నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్య అందించటమే ధ్యేయంగా వి ఆర్ సి కాలేజీని పున ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ విఆర్ సి కాలేజీ పునర్నిర్మాణపనులను కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు.అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు.గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో వేయి మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద దించుతామన్నారు. ఆవిధంగా వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖ అధికారులు,స్థానిక కూటమి నేతలు,తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ సోమవారం 5,మే 2025



# ఏపీలో భారీ వర్షాలు.. ప్రభుత్వం అప్రమత్తం

**అమరావతి-నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ(ఆదివారం) ఉదయం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈదురు గాలుల దాటికి చెట్లనుంచి మామిడికాయలు రాలిపోయాయి. దీంతో మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. పలుచోట్ల రహదారుల వెంట వృక్షాలు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది.సంబంధిత అధికారులతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆయా జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడానని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

## 5నబుక్కరాయ సముద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### బుక్కరాయసముద్రం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మే 04 నవభూమి :** ఈనెల 05వ తేదీన సోమవారం బుక్కరాయసముద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట వద్దనున్న శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. బుక్కరాయసముద్రం మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మీనుగ హరికి నివాళులు అర్పించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

### అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని కుటుంబీకులకు భరోసా



**అనంతపురం మే 04నవభూమి :** వైసీపీ ఎస్సి సెల్ నగర ప్రధాన కార్యదర్శి మీనుగ హరి చిన్న వయసులోనే అకాల మరణం పొందడం బాధాకరమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు.అనంతపురం రూరల్ పంచాయతీ రామకృష్ణ కాలనీకి చెందిన వైసీపీ ఎస్సి సెల్ నగర ప్రధాన కార్యదర్శి మీనుగ హరి(36)గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి రామకృష్ణ కాలనీకి వెళ్లి మీనుగ హరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత హరి చేసిన కృషి మారువలేనిదని, ఒక మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయిందన్నారు.వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తోపాటు వైసీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,పార్టీ నేతలు చవ్వా హనుమంతరెడ్డి,లింగాల రమేష్,సుధాకర్ రెడ్డి, కేశవరెడ్డి, ఓబులేశ్, శ్రీనివాసులు,ఆదినారాయణ,మహేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### భగీరథ మహర్షి విగ్రహానికి పాలాభిషేకంచేసిన: ఉప్పర సగర సంఘం నాయకులు




**ఎమ్మిగనూరు, మే04(నవభూమి న్యూస్ ):** సగరుల కుల దైవం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు ఉప్పర సగర సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి యు యం బాలాజీ అధ్యక్షతన ఉప్పర కళ్యాణ మండపం నందు శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడినుండి శ్రీ రామస్వామి దేవాలయం చేరుకొని శ్రీ శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి ఉప్పర సగర సంఘం అధ్యక్షుడు పూల మాలలు పూజా కార్యక్రమాలు నిర్వహించి, శ్రీరామ స్వామి దేవాలయం సగర కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఊరేగింపుగా నీలకంఠేశ్వర స్వామి దేవాలయం , సోమప్ప సర్కిల్ సర్కిల్ గాంధీ సర్కిల్ మీదుగా ఊరేగింపుగా సగరుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ వెళ్లి శ్రీరామా స్వామి దేవాలయమునకు చేరుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ అసుపత్రి నందు బాలింతలకు, రోగులకు, పండ్లు, పాలు, బ్రెడ్లు, పంచి పెట్టారు. తరువాత శ్రీ రామ స్వామి దేవాలయం నందు భోజన కార్యక్రమాలు చేపట్టడమైనది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండ్ల హరి జాయింట్ సెక్రెటర యు వై ఎల్లప్ప, కోశాధికారి యు ఏం మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యు ఏం చరణ్, యు రమేష్, వీరేష్, ఉప్పర కళ్యాణ మండపం మేనేజర్ వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు మేత కరువు..

◆ పెరుగుతున్న ఎండ తీవ్రత...వేధిస్తున్న గ్రాసం కొరత... ◆ ఇబ్బందులు పడుతున్న పశు పోషణ పెంపకందారులు...



**మద్రిపాడు నవభూమి :** మెట్ట ప్రాంతమైన మద్రిపాడు రైతులకు వ్యవసాయం తరువాత పశుపోషణ ప్రధాన జీవనాధారం. వర్షాలు కురిసినప్పటికీ రైతులు పంటలు పండించేందుకు మొగ్గు చూపడంలేదు. పెరిగిన ధరల కారణంగా సాగు చేయడం కష్టంగా ఈ తరుణంలో పశు పోషణ ముఖ్య జీవనాధారమైన ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడం రైతులు పంటలు పండించక పోవడం వల్ల బీడు భూములు దర్శనమిస్తున్నాయి.............గడచిన ఏళ్లలో మెండుగా వర్షాలు పడుతుండడంతో గ్రామాలలో లో గొర్రెలు మేకలు పశువులు మందలు గా ఉండేవి. పాల దిగుబడి తో పాటు పశువుల పేడ తో ఎరువులు లేకుండా పొలాలు సాగులో ఉండేవి. నిత్యం పశువులతో కళకళలాడే గ్రామాలు వర్షాలు పడక పోవడం పంటలు సాగు కాకపోవడంతో పశుగ్రాసం కరువై పశువులను కబేళాలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఆరు మాసాల క్రితం భారీ వర్షాలు కురిసినప్పటికీ పశువులకు మేత దొరకడం లేదుచెరువులు కుంటల్లో నీరు సమృద్ధిగా ఉన్న రైతులు వ్యవసాయం పై ముగ్గు చూపకపోవడం వల్ల పంట పొలాలు బీడు భూములుగా మారాయి. దీంతో పశుపోషణ కష్టంగా మారింది . దూరంగా వెళ్లి పొలాలు కలియతిరిగి నా పచ్చగడ్డి దొరకడం కష్టతరంగా మారింది. అడవులలో పనికి వెళ్ళిన వారుఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో అక్కడ పచ్చగా ఉన్న గడ్డి అగ్నికి ఆహుతి అవుతుంది. మరోపక్క ఎండుగడ్డి ధరలు భగ్గుమంటున్నాయి. పశువులకు సరైన మేత లేక పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు పాడి పశువులను తక్కువ ధరలకు కబేళాలకు అమ్ముకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై పశుగ్రాసాన్ని అందజేయాలని పెంపకందారులు రైతులు కోరుతున్నారు. కొండలలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఉన్న బోధ కాలి బూడిద అవుతుంది. దీంతో ఎక్కడ పచ్చగడ్డి కనిపిస్తే గొర్రెల కాపరులు అక్క డకు వలసలు వెళ్తున్నారు.మేత దొరకడం లేదు... అడవి ప్రాంతాలకు వెళ్లి పశువుల కోసం బోధ తెచ్చు కుంటున్నాను. కొండలకు నిప్పు పెడుతుండడంతో బోధ కూడా దొరకడం లేదు. పశుగ్రాసానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. మేత ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లాల్సిందే... వేసవి కాలంలోమేత కరువైనందు న ఎక్కడ మేత దొరుకుతుందో అక్కడికి సద్దిమూట ఎత్తుకొని వెళ్లాల్సిందే. కూలీల ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయం చేసిన ఖర్చులు కూడా రావడం లేదు. వ్యవసాయం వదిలేసి గొర్రెల కొనుగోలు చేసి కొండ ప్రాంతాలకు వెళ్లి మేపుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం అధికారులు స్పందించి సబ్సిడీ ధరలపై పశుగ్రాసం పంపిణీ చేయాలి. పసుపు పోషక పెంపకారాలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# ఏపీలో పలు జిల్లాల్లో గాలివాన బీభత్సం..

**విజయవాడ-నవభూమి:** ఏపీలో పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం ( సృష్టించింది. కృష్ణా జిల్లాలో తీవ్ర ఎండలు, ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్న సమయంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు చోటు చేసుకుంది. గన్నవరం రహదారి ప్రాంతంలో నల్లటి మేఘాలు ఒక్కసారిగా కమ్మేసాయి. భారీ ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. కృష్ణా జిల్లా, కంకిపాడులో ఈదులుగాలులకు పలు హోర్డింగ్‌లు, చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరింది. పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

### ఆందోళనలో మామిడి రైతులు

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రెడ్డిగూడెం, మైలవరం మండలంలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. గత మూడు రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు, వర్షం పడుతుండటంతో ఉపశమనం పొందారు. కాగా ఈదురు గాలులు వీస్తుండటంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్‌లో వీచిన భారీ గాలులకు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ గాలులు వీస్తుండటంతో నష్టాలు తప్పవని రైతులు అంటున్నారు. దీంతో మైలవరం మార్కెట్ యార్డులో భారీగా మొక్కజొన్న నిల్వలు పేరుకుపోయాయి.ఒక్కసారిగా మారిన వాతావరణం..ఏలూరు జిల్లాలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మెగావృతమైన ఆకాశం భారీ గాలితో కూడిన వర్షం పడింది. రోడ్లపై నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఉద్యోగులకు కొంత ఉపసమనం కలిగింది. కోణసీమ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అమలాపురంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్సం పడింది. అకాలవర్షంతో మామిడి సహా పలు ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో పగలే చీకటిగా మారిపోయిన వాతావరణం పట్టపగలు సైతం వాహనాలు లైట్లు వేసుకుని వెళుతున్న పరిస్థితి నెలకొంది. తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజవర్గం తాళ్లపూడి చాగల్లు మండలంలో పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. నిడదవోలు మండలంలో పలుచోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసింది.మరో రెండు రోజులు వర్షాలు ఏపీలోని భిన్నమైన వాతావరణ పరిస్థితులు మరో రెండు రోజులు కొనసాగుతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సోమ, మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం,నె ల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. పిడుగుల హెచ్చరికల నేపథ్యంలో చెట్ల కింద నిలబడవద్దని హెచ్చరించింది.

# ఉదయం ఎండ.. సాయంత్రం వాన

**కాకినాడ- నవభూమి :** ఒక పక్క తీవ్రమైన ఎండ.. ఉదయం ఏడు నుంచే నడినెత్తిన సూర్యుడి ప్రతాపం.. బయటకు రావాలంటేనే ఎండవేడికి ఉక్కబోత..చెమటలతో తడిచి ముద్దవుతున్న పరిస్థితి.. మరో పక్క అంత ఎండతో ఆపసోపాలు భరి స్తోన్న ప్రజలకు సాయంత్రం అయ్యేసరికి ఒక్క సారిగా వరుడి కరుణతో ఉపశమనం.. చిరుజల్లు ల నుంచి కుండపోత వానతో చల్లబ డుతోన్న వాతావరణం.. ఒకపక్క ఈదురుగాలులు.. మరోపక్క కూలుతోన్న విద్యుత్ స్తంభా లు.. నేలకొరుగుతున్న చెట్లతో విచిత్ర పరిస్థితులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నెల కొన్నాయి. మండువేసవితో అల్లాడించే ఏప్రిల్, మేనెల్లో గడ చిన కొన్నిరోజులుగా భారీ వర్షాలు జిల్లాను ఊపేస్తున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఉదయం తీవ్రమైన వేడి.. సాయంత్రం అయ్యేసరికి భారీ వర్షాలతో విచిత్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నా యి. ఉమ్మడి జిల్లాలో శనివారం అనేక చోట్ల 38 డిగ్రీలకుపైగా ఎండ చుక్కలు చూపిం చగా..మధ్యాహ్నం దాటేసరికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉన్నట్టుండి కుండ పోతగా వాన.. ఈదురుగాలులు.. బీభత్సం సృష్టించాయి. కాకినాడ రూరల్‌లో అయితే ఏకంగా రాష్ట్రంలోనే అత్యధికంగా 4.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాకినాడ నగరంలో రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లోకి వాన నీరు వచ్చేసింది. అటు కోటనందూరులో 2.7, కిర్లంపూడి 2.1, తుని 2.25, తాళ్లరేవు,శంఖవరం,రౌతులపూడి,గొల్లప్రోలు, పిఠాపురం, పెదపూడి మండలాల్లో 1.7, తూర్పుగో దావరి జిల్లా రంగంపేట 2.75, గోపాలపురంలో 0.25 మి.మీ. వర్షపాతం నమోదైంది. ప్రధానంగా తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాలతో పోల్చితే కాకినాడ జిల్లాలో గడచిన రెండువారాలుగా వర్షాలు అనేక మండలాల్లో దంచికొడుతున్నాయి. ఏకంగా భారీ ఈదురు గాలులు, కుండపోత వర్షం కురుస్తుండడం విశేషం. ఇటీవల అన్నవరంలో కురిసిన భారీ వర్షానికి ఆలయ మెట్లపై ధారలా వాననీరు ప్రవహించింది. శనివారం సైతం జిల్లాలో అనేక మండలాల్లో వానకుతోడు ఈదు రుగాలులు బీభత్సం సృష్టించాయి. ముఖ్యంగా కిర్లం పూడి, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో అయితే ఏకంగా చెట్లు, విద్యుత్ స్తంబాలు కొన్నిరోజులుగా గాలివానకు పడుతూనే ఉన్నాయి.లోటు నుంచి...ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత నెల ఏప్రిల్‌లో కురిసిన వర్షాలు జిల్లాను లోటు నుంచి సాధారణ వర్షపాతం స్థాయికి తీసుకొచ్చాయి. వాస్తవానికి అంతకుముందు మార్చి నెలలో ఉమ్మడి జిల్లా లోటు వర్షపాతం జాబితాలో ఉంది. కాకినాడ జిల్లాలో మార్చి నెలలో సాధారణ వర్షపాతం 12.49 సెంటీమీటర్లు కురవాల్సి ఉంటే 0.82 సెం.మీతో లోటులో ఉంది. కోనసీమ జిల్లాలో 12.02 సెం.మీ.కు సున్నా వర్షపాతం నమోదైంది. తూర్పుగోదావరి జిల్లాలో 15.18 సెం.మీకు 0.04 మి.మీ కురిసింది. ఏప్రిల్ నెలలో కాకినాడ జిల్లాలో 16.4 సెం.మీ. వర్షం కురవాల్సి ఉంటే ఏకంగా 45.81 సెం.మీ వర్షపాతం నమోదైంది. కోన సీమ జిల్లాలో 10.52 సెం.మీ.కు 20.17 సెం.మీ. కురిసింది. తూర్పుగోదావరి జిల్లాలో 16.73 సెం.మీ.కు 47.49 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఒకరకంగా ఈనెలలో ఈస్థాయిలో వర్షపాతం నమోదవడం అరుదని వాతావరణ శాఖాధికారులు వివరించారు.

# సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలు

**ఒంగోలు-నవభూమి :** ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులకు సంబంధించిన సీనియారిటీ జాబితాలు తప్పులతడకగా ఉండటంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు భగ్గుమన్నారు. స్థానిక సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం డీఈవో కిరణ్‌కుమార్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. అందులో టీచర్ల ఉద్యోగోన్న తులకు సంబంధించిన సీనియారిటీ జాబితాలు, 117 జీవోకు ప్రత్యామ్నాయంగా పాఠశాలల పునర్విభజన, ఉపాధ్యా యుల కేటాయింపుపై చర్చించారు. మొదటగా ఉద్యోగోన్నతు లకు సంబంధించిన టీచర్ల సీనియారిటీ జాబితాలోని తప్పులపై డీఈవోను ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నించారు. నెల రోజులుగా ప్రక్రియ కొనసాగుతున్నా తప్పులు లేకుండా జాబితాలను ప్రకటించలేకపోయారని ఆక్షేపించారు. స్కూలు అసిస్టెంట్లను హెచ్ఎం ప్రమోషన్లకు తయారుచేసిన జాబితాపై అభ్యంతరాలు తెలిపారు. డీఎస్సీ 1994 పేర్ల మధ్య డీఎస్సీ 96 పేర్లను చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. మార్కాపురం మునిసిపాలిటీలోని సోషల్ స్టడీస్ స్కూలు అసిస్టెంట్ సీనియారిటీ జాబితాలో అసంబద్ధాలను నాయకులు డీఈవో దృష్టికి తెచ్చారు. 2009లో స్కూలు అసిస్టెంట్ ఇంగ్లీషు ప్రమోషన్ పొందిన టీచర్ల సీనియారిటీ జాబితాలోని లోపాలను కూడా ప్రస్తావించారు. దీనిపై డీఈవో స్పందిస్తూ జాబితాల్లోని తప్పులన్నింటినీ సరిచేస్తామని, సీనియారిటీ విషయంలో వివాదం ఉన్న విషయాలపై పాఠశాల విద్యా కమిషనర్ నుంచి వివరణ తీసుకొని జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తా మని హామీ ఇచ్చారు.వైద్య ధ్రువీకరణ పత్రాలకు మరో అవకాశం ఇవ్వాలిటీచర్ల బదిలీల్లో ప్రాధాన్యత కేటగిరీలో బదిలీ పొందేందుకు వైద్య ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు మరో అవకాశం ఇవ్వాలని డీఈవోను ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఉర్దూ మీడియం పాఠశాలల విషయంలో విద్యార్థులకు అన్యాయం జరగకుండా టీచర్లను కేటాయించాలని కోరారు. సమావేశంలో విద్యాశాఖ ఏడీలు ఉదయ భాస్కర్, వరప్రసాద్, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, షేక్‌అబ్దుల్, లక్ష్మీనా రాయణ, ఏపీటీఎఫ్ నాయకులు జనార్దన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు, వీవీ సుబ్బారావు, పీఆర్‌టీ యూ నాయకులు పులి శ్రీనివాసరావు, ఎస్‌టీ యూ నాయకులు చల్లా శ్రీనివాసులు, నరసిం హారెడ్డి, టీఎన్‌యూఎస్ నుంచి ఆంజనేయులు, బీటీఏ నుంచి వెంకట్రావు, పండిట్ పరిషత్ నుంచి రఘు తదితరులు పాల్గొన్నారు.ఎంటీఎస్ టీచర్లకు చుక్కెదురు కాంట్రాక్టు విధానంలో మినిమం టైం స్కేలు (ఎంటీఎస్)తో పనిచేస్తున్న డీఎస్సీ-98 టీచర్లకు తమ నివాసాలకు సమీపంలో పోస్టింగ్‌ల విషయంలో చుక్కెదురైంది. వారి అభ్యర్థనను తిరస్కరిస్తూ పాఠశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఎంటీఎస్ టీచర్లకు హెచ్‌ఆర్ఏ, డీఏలు ఇవ్వరు. కేవలం మూల వేతనం(బేసిక్)తో పనిచేయాలి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని 2023లో వారిని వారి నివాసాలకు సమీపంలోని పాఠశాలల్లో నియమించాలని అప్పటి పాఠ శాల విద్య కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. 2024-25లో వీరిని మళ్లీ విధుల్లోకి తీసుకునేటప్పుడు ఈ నిబంధనను పాటించలేదు.

## స్థానిక సమస్యల పరిష్కారంలో కూటమి నాయకులు

### అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన





**పెదపాడు-నవభూమి:** పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవుల బజార్లో అధ్వాన స్థితిలో ఉన్న మురుగునీటి డ్రెయిన్ సమస్యను స్థానిక కూటమి నాయకులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, డ్రెన్ సమస్యను సత్వరమే పరిష్కరించడంతోపాటు నూతన డ్రెన్ పై కాలినడక బాట కూడా నిర్మించే లాగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా పెదపాడు మండలంలోని పెండింగ్ లో ఉన్న ఇతర మురుగునీటి డ్రైఇన్ ల నిర్మాణ పనులు కూడా సత్వరమే పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత తో పాటు క్లస్టర్ ఇంచార్జీ మందపాటి వేంకటేశ్వర రావు , ఎంపీటీసీ సభ్యులు పల్లబోతు శ్రీనివాస్ రావు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పెద్దిబోయిన విశ్వనాథం ,సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

## గౌస్ మోద్దీన్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్ష

### గౌస్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంత పురం మే04 నవభూమి :** అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నందమూరి బాలకృష్ణ అభిమాని సంఘం జిల్లా అధ్యక్షుడు జిరాయతి గౌస్ మోద్దీన్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఆదివారం రోజు నగరంలో గౌస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గౌస్ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులతో కలిసి గౌస్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గౌస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీలో గౌస్ కు పేరు ఉందన్నారు. బాలకృష్ణ అభిమానిగా సేవా కార్యక్రమాలు కూడా చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పనిచేసిన గౌస్ కు భవిష్యత్తులో మరిన్ని పదవులు రావాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

### నల్లమాడ మండల కేంద్రంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త భానుజ ,దర్గా మౌలాలి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంత పురం మే 04 నవభూమి :** టీడీపీకి అహర్నిశలు కృషి చేసి అకస్మాత్తుగా మృతి చెందిన టీడీపీ కార్యకర్త భానుజా, మౌలాలి కుటుంబాలను ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నల్లమాడ లో టీడీపీ కార్యకర్త భానూజ ,మౌలాలి మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె హుటాహుటిన నల్లమాడకు విచ్చేసి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బానుజ ,మౌలాలి భౌతికకాయానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతురాలు బానుజా భర్త నభి రసూల్ ను ఓదార్చారు. అలాగే మృతుడు మౌలాలి భార్య రమీజా ను వారి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు .టీడీపీ కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నా చివరి శ్వాస ఉన్నంత వరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్ ,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## క్షేత్రస్థాయి వ్యవసాయ అనుబంధ సిబ్బంది సర్దుబాటు

**ఒంగోలు-నవభూమి :**సచివాలయ పునర్వ్యవస్థీకరణ నేప థ్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది నియామ కాలపై సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నియామకాలు జరిగి ఉండటంతో అవిధంగానే ప్రస్తుతం సిబ్బందిని సర్దుబాటు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో వ్యవసాయ, ఉద్యాన, సెరీకల్చర్ శాఖలు సంయుక్తంగా ఈ ప్రక్రియను నిర్వహించాల్సి ఉంది. సచివాలయం యూనిట్‌గా తీసుకొని ఆ పరిధిలో ఏ పంట సాగు అధికంగా ఉంటుందో ఆ శాఖ (అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్) సిబ్బంది అక్కడ ఉండేలా నియమించనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం ఒంగోలులోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాలకు చెందిన వ్యవ సాయ, ఉద్యాన, సెరీకల్చర్ అధికారుల సంయుక్త సమావేశం జరిగింది. జిల్లా నుంచి వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఏడీ గోపీచంద్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ బ్రహ్మయ్యలతోపాటు పొరుగు జిల్లాల ద్వితీయశ్రేణి అధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో 2024-25 సాగు సమయంలో ఖరీఫ్, రబీ సీజన్లలో ఈ క్రాప్ నమోదు ప్రకారం అధిక విస్తీర్ణం ఏపంట సాగైందో చూసి సచివాలయాల సంఖ్య ప్రకారం సగటున ఒక్కో దాని పరిధిలో ఎంత విస్తీర్ణం వస్తుందన్నది గుర్తిస్తున్నారు. అందులో ఏ శాఖ



విస్తీర్ణం అధికంగా ఉంటే ఆ శాఖకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బందిని నియమించ నున్నారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం ఉమ్మడి జిల్లాలో గతేడాది ఖరీఫ్‌లో సుమారు ఏడు లక్షల ఎకరాల విస్తీర్ణం ఈ క్రాప్ నమోదైంది. వ్యవసాయ, ఉద్యా న, సెరీకల్చర్ శాఖల పరిధిలో పంటలు సాగయ్యాయి.

## పేదవారి ఆకలి తీరుస్తున్న ఐఎఫ్‌సి ఫౌండేషన్





**కందుకూరు, మే 4 (నవభూమి)** "ఆకలికి అందరూ బంధువులే" అనే గొప్ప నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కుల, మత భేదాలు లేకుండా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తాజాగా, ఫౌండేషన్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో ఒక దాత సహకారంతో పట్టణంలోని నిరుపేద వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించి పేదవారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్చార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, మరియు షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. పేదవారికి సహాయం చేయడంలో వారి నిబద్ధతను పలువురు అభినందించారు.

## పాలగూడెంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిళ రెడ్డి పర్యటన

### అకాలవర్షాలకు నష్టపోయిన ధాన్యం రైతులను పరామర్శ



**దెందులూరు ,మే 4 నవభూమి :**ఏపీ సి సి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిళ రెడ్డి సోమవారం దెందులూరు నియోజకవర్గం లోని ఏలూరు రూరల్ మండలం మల్కాపురం(పాలెం గూడెం) రైతు సేవా కేంద్రం వద్ద ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో అకాలవర్షాలకు కళ్లాలలో వున్న ధాన్యం తడసి తీవ్ర నష్టానికి గురైన రైతులను పరామర్శించేందుకు వస్తున్నారని దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కన్వీనర్ అలపాటి నరసింహమూర్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజానాల రామ్మోహనరావు రావు పాల్గొంటారని తెలిపారు. కావున జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కొల్లేటి పెద్దింట్లమ్మను దర్శించుకున్న భక్తులు

### భక్తులతో కిటకటలాడిన పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం



**దెందులూరు మే 4 నవభూమి :**రాష్ట్రంలోనే పేరుపొందిన కొల్లేటి కోటలో వెలసిన శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోటలో భక్తులు పెద్దఎత్తిన ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకున్నారని పెద్దింట్లమ్మ ఆలయ కార్యనిర్వాహక అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 5520/ అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -11800/కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-2400/- పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %-% 2200 చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం - 1830/లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం- 30645 రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం- 5100/- ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం- 1610/- ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము- లి61,105/-లి ఆదివారం సందర్భంగా వచ్చాయని శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

## మే 5వ తేదీన శ్రీ వాసవి మాత ఊరేగింపును జయప్రదం చేయండి



**దెందులూరు మే 4 నవభూమి :**ఏలూరు స్థానిక ఆర్ ఆర్ పేట వాసవి క్లబ్ ఏలూరు టౌన్ వారి ఆధ్వర్యంలో ఐదవ తేదీన సోమవారం సాయంత్రం నుండి శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో భాగంగా వాసవి సత్రం అధ్యక్షులు జయ ప్రకాష్ ఇంటి దగ్గర నుండి అమ్మవారి ఊరేగింపు బయలుదేరును. అక్కడ నుండి పాదయాత్రగా జీవి మహల్,ఆర్ ఆర్ పేట వెంకటేశ్వర స్వామి దేవాలయం మీదగా వెంకటరమణ థియేటర్,పవర్ పేట నుండి 12 పంపులు సెంటర్ శ్రీ నూకాలమ్మ గుడి రోడ్డు,కొత్తపేట,ఆదివారపు పేట,లక్షవారపు పేట రామాలయం గుడి దగ్గరకు మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ భారీ యాత్ర నిర్వహించ బడుతున్నదని అందరూ అమ్మవారికి వారపోసి పసుపు,కుంకుమలను సమర్పించి ముక్కులను తీర్చుకోవాలని అధ్యక్షులు ఉప్పల దుర్గారావు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఉప్పల నాగవెంకటేశ్వరరావు,ట్రెజరీ కుప్పం వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా కుమార్తె వివాహ వేడుకలలో తాండ్ర సాంబశివరావు

**బాపట్ల - నవభూమి :** సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ఆల్ సెయింట్స్ చర్చ్ లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా గారి కుమార్తె డాక్టర్ ఏంజలిక బెన్నీ మరియు డాక్టర్ జోయెల్ రాజ్ ల వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.



# గుదిబండగా డీసీసీబీ రుణాలు

**విజయనగరం-నవభూమి :**జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) రుణాలు ఆ బ్యాంకుకు గుదిబండగా మారాయి. మొండి బకాయిలు వసూలు కాకపోవడంతో బ్యాంకు రేటింగ్ తగ్గుతోంది. వైసీపీ ప్రభుత్వ కాలంలో అప్పటి ప్రజాప్రతినిధులు అధికంగా బ్యాంకు నుంచి రుణాలు పొందారు. ఆ రుణాలకు సంబంధించిన వాయిదాలు మాత్రం సకాలంలో చెల్లించడం లేదు. దీంతో బకాయిలు పెరుగుతూ వస్తున్నాయి. వసూలుకు అధికారులు చర్యలు చేపడుతున్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు కన్పించడం లేదు. ఐదేళ్ల కాలంలో రుణాలు పొందిన వారిలో ఎక్కువ మంది రాజకీయ నాయకులే ఉన్నారు. రైతులు, చిన్న, చిన్న రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ బాగానే ఉన్నా.. రూ.లక్షలు రూ.కోట్లలో రుణాలు తీసుకున్నవారి నుంచి వసూలు కావడం లేదు.జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 2025 మార్చి నాటికి రూ.2116 కోట్ల వ్యాపార లావాదేవీలు నమోదయ్యాయి. డీసీసీబీ పరిధిలో ఉమ్మడి జిల్లాలోని 94 వ్యవసాయ పరపతి సంఘాలు, 24 డీసీసీబీ శాఖలు, 9 ఏటీఎంలు, 3 మొబైల్ ఏటీఎంలు ఉన్నాయి. కోటీ 30 లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది రైతులే. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, దాని అనుబంధ శాఖల నుంచి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో ఎస్ఏఓ కింద రూ.440 కోట్ల 42 లక్షలు, స్వల్పకాలిక రుణాలు కింద రూ.888 కోట్ల 94 లక్షలు, దీర్ఘకాలిక రుణాలు కింద రూ.108 కోట్ల 05 లక్షలు ఇచ్చారు. ఈ రుణాల వసూలుకు సంబంధించి రికవరీ అంతంతమాత్రంగా ఉంది.మొండి బకాయిలు రూ.47 కోట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో రూ.72 కోట్ల మొండి బకాయిలు ఉండేవి. ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.25 కోట్లను బ్యాంకు అధికారులు వసూలు చేశారు. మిగతా బకాయిలు అదే విధంగా కొనసాగుతున్నాయి. నిరుపేద, పేదలకు టిడ్కో



ఇళ్లకు రూ.14 కోట్లను డీసీసీబీ అందజేసింది. ఈ రుణాల రికవరీ పూర్తిస్థాయిలో జరగడం లేదు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందకపోవడం వల్ల వారు వాయిదాలు చెల్లించడం లేదన్న అభిప్రాయం ఉంది.చట్టపరంగా చర్యలు సీహెచ్ ఉమామహేశ్వరరావు, డీసీసీబీ సీఈవోమొండి బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. టాప్-10 జాబితాను సిద్ధం చేసి ముందుకు సాగుతాం. రుణాలు తీసుకున్నవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదు. నిర్ణీత సమయంలోగా నెలవారీ వాయిదాలు చెల్లించకపోతే వారిపై చట్ట పరంగా చర్యలు చేపడతాం. 2026 మార్చి నాటికి మొండి బకాయిల్లో కనీసం 70 నుంచి 80 శాతం వసూలు చేయాలన్నది లక్ష్యంగా నిర్ణయించుకున్నాం.లెక్క తేలుస్తాం కిమిడి నాగార్జున, చైర్మన్, డీసీసీబీ అనేక ఏళ్లనుంచి కొంతమంది నాయకుల చేతుల్లోనే పాలకవర్గం ఉంది. బ్యాంక్‌ను ఓ రాజకీయ వేదికగా మార్చుకున్నారనే విమర్శలు ఉన్నాయి. ఖాతాదారుల్లో నమ్మకాన్ని పెంచుతాం. బకాయిల వసూళ్లపై దృష్టి సారించాం. అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తెలితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు.

# పరిపాలన అనుమతులు మంజూరు

**శృంగవరపుకోట-నవభూమి):-** శృంగవరపుకోట మండల పరిధిలోని విశాఖ-అరకు రోడ్డు నుంచి బీకేఆర్ పురం (శివరామరాజుపేట) వరకు ఉన్న రెండు కిలోమీటర్ల రోడ్డు ఇది. ఎక్కడపడితే అక్కడే గుంతలతో దర్శనమిస్తోంది. కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా తయారైంది. రోడ్డును బాగు చేయాలని ఎన్నో ఏళ్లుగా నాయకులు, అధికారులను గ్రామస్థులు కోరినా ఫలితం శూన్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ రోడ్డుకు మోక్షం కలిగింది. కేంద్ర ప్రభుత్వ నాబార్డు ఆర్ఐడీఎఫ్ రూ.60లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.30 లక్షలు మొత్తం రూ.90 లక్షలు కేటాయించారు. లక్కవరపుకోట మండలం తలారి గ్రామం నుంచి గోల్డ్‌స్టార్ కూడలి (వయా అలమండ-దాసుళ్లపాలెం) వరకు 3.14 కిలోమీటర్ల పొడవున్న రోడ్డుది. చాలా ఏళ్ల కిందట పాడైంది. పలు గ్రామాలను కలుపుకొని ఉండడంతో కొత్త రోడ్డును నిర్మించాలని గత వైసీపీ ప్రభుత్వంలో స్థానికులు అప్పటి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఇదిగో, అదిగో అంటూ ఐదేళ్లు కాలం గడిపేశారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విన్నపం మేరకు కూటమి ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి రూ.1.80 కోట్లు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాబార్డు ఆర్ఐడీఎఫ్ రూ.1.20 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.60లక్షలతో రహదారి నిర్మాణానికి పరిపాలన అనుమతులు వచ్చాయి.జిల్లాలోని రహదారులకు మహర్దశ పట్టింది. ఏడు నియోజకవర్గాల పరిధిలోని 64.71 కిలోమీటర్ల పొడవు కలిగిన 19 రోడ్లకు మోక్షం కలిగింది. వీటికోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ బ్యాంకు ఫర్ అగ్రికల్చర్ గ్రామీణాభివృద్ధి (ఎన్ఏబీఏఆర్డీ), రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ ఫండ్ (ఆర్ఐడీఎఫ్) రూ.16.55 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 8.37కోట్లు మొత్తం రూ.24.92 కోట్లు ని?ధులను వెచ్చిస్తున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలన అనుమతులు ఇచ్చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ రెండు రోజుల కిందట ఉత్తర్వులు జారీ చేశారు.వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం గత వైసీపీ ప్రభుత్వం రహదారులను పట్టించుకోలేదు. ఐదేళ్ల పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జాతీయ,



రాష్ట్ర, గ్రామీణ రహదారులను రోడ్లను బాగు చేయడం మానేశారు. దీంతో ఈ రోడ్లన్నీ దారుణంగా తయారయ్యాయి. ఎక్కడికక్కడే గుంతలతో, రాళు తేలి భయానకంగా మారాయి. వీటిపై నడవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లను బాగు చేయాలని అప్పటి ప్రజాప్రతినిధుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లినా పట్టించుకునేవారు కాదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ రోడ్లను దశల వారిగా నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నాలుగు నెలల కిందట కేంద్ర ప్రభుత్వ సహాయంతో గిరిజన గ్రామాల రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. అదే విధంగా ఇప్పుడు ఎస్టీ, ఎస్సీ, మైదాన ప్రాంతాల్లోని రోడ్లకు నాబార్డు ఆర్ఐడీఎఫ్ భాగస్వామ్య నిధులతో రాష్ట్ర ప్రభుత్వం 402 రోడ్లకు 369.86 కోట్లును ఖర్చు చేయనుంది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రెండు నుంచి నాలుగు రోడ్లు నిర్మాణానికి నిధులు రావడంతో స్థానికులతో పాటు ఎమ్మెల్యేల్లోనూ ఆనందం కనిపిస్తుంది.అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రోడ్లను నిర్మిస్తామని ఎన్నికల సమయంలో చెప్పాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారు. ఇప్పటికే నా నియోజకవర్గ పరిధిలో పలు గిరిజన గ్రామాల రోడ్లకు నిధులు ఇచ్చారు. ఇప్పుడు మైదాన ప్రాంతంలో ఉన్న రెండు రోడ్లకు నిధులు రావడం సంతోషంగా ఉంది. త్వరలో అన్ని గ్రామీణ రోడ్లు బాగుపడతాయి.

## ఆపదమొక్కుల 'వాడ'పల్లి!

**వాడ'పల్లి-నవభూమి:**ఉన్నావా అసలున్నావా.. ఉంటే కళ్లుమూసుకున్నావా.. భక్తతుకారాం సినిమాలో పాట ఇది.. నిన్న మొన్నటి వరకూ చాలామంది అభిప్రాయం కూడా ఇదే.. దేవుడు లేడనేది వాదన.. ఈ అభిప్రాయం తప్పని.. నేనున్నానని నిరూపించాడు.. వాడపల్లి వేంకటేశ్వరుడు. ఇందుకే ఆయనను నిదర్శనమూర్తిగా కొలుస్తారు. నిజానికి 2009 వరకు ఆ స్వామిని కొలిచేవారే అరుదు.. కల్యాణోత్సవాల సమయంలో తప్ప ఆ స్వామి చెంత సందడే ఉండేది కాదు.. మరి నేడు.. ప్రతి వారం లక్షలాదిగా భక్తులను తన చెంతకు రప్పించుకుని కోరిన కోర్కెలు తీర్చే ఆపదమొక్కుల వాడిగా వినుతికెక్కారు.. అమెరికా.. ఆస్ట్రేలియా.. తదితర దేశాల నుంచి భక్తులు వస్తున్నారంటే ఆ స్వామి దయ కాకపోతే మరేమిటి.. కోరిన కోర్కెలు తీరుస్తాడనే నమ్మకమే వాడపల్లికీ మహర్దశ.దేవుడున్నాడు.. భక్తజనం కోర్కెలు తీరుస్తున్నాడు.. అందుకే ఒక్కటా రెండా ఏకంగా ప్రతి శనివారం 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు ఆ స్వామిని చూసేందుకు ఎక్క డెక్కడి నుంచో వస్తు న్నారు. స్వామిని దర్శిం చుకుని వెళుతున్నారు. ఒకనాడు ఎక్కడ ఉందో తెలియని వాడపల్లి.. వేంకటేశ్వరుడి ఊరుగా తిరుమల అంత ప్రసిద్ధి కెక్కింది. గౌతమి నదీ తీరాన పచ్చని పంటపొలాల నడుమ వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తజన గోవిందనామస్మరణతో విరాజిల్లుతుంది. సుమారు 15 ఏళ్ళ కిందట ఏడాదికోమారు స్వామి ఉత్సవాలు చేయా లంటేనే కష్టం.. అటువంటి స్థితి నుంచి నేడు తిరుమల తరహాలో ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. అలనాడు వందల్లో భక్తులుంటే నేడు ఆ సంఖ్య వేలకు చేరింది. ఓ భక్తుడు సొంత విమానంలో వచ్చి స్వా మిని దర్శించుకుని రూ.కోటి విరాళం అందిం చి వెళ్లారంటే స్వామి ఎంత మహిమాన్వి తుడో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత స్వామి వార్షికాదాయం రూ.32 కోట్లకు చేరుకుంది.స్వామి వెలిశారిలా..విష్ణుమూర్తి ఒకప్పుడు నౌకాపురిగా పిలిచే వాడపల్లిలో వెలుస్తానంటూ అభయమిచ్చాడట.. కొంత కాలానికి గోదావరిలో ఒక పెట్టె కొట్టుకువచ్చింది.. ఒక వృద్ధుడికి స్వామి కలలో కనిపించి ఆ చందన పెట్టె గురించి తెలియ జేశాడట.. మరునాడు పెట్టె తీసి తెరిస్తే ఎర్రచందనంతో చెక్కిన స్వామి దివ్య మంగళమూర్తి కనిపించిందట. ఇది తెలిసి నారదుడు స్వామికి వేంకటేశ్వరుడు అని నామకరణం చేసి ఆలయాన్ని నిర్మించాడని పురాణ కథనం.ఎర్రచందనం కొయ్యతో స్వామిడాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో స్వయం భు ఎర్రచందన కొయ్య విగ్రహంతో మూర్తీభవించిన స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిస్తారు. దేవతామూర్తుల విగ్రహాలను శిలతో తయారు చేస్తే స్వామి మాత్రమే ఎర్రచందనంతో మూర్తీభవించారు. 2009 నుంచి.. 7 ప్రదక్షిణలు.. 2009 మార్చి 23న అప్పటి ఈవో, సిబ్బంది ఏడు వారాల వెంకన్న



దర్శనం...ఏడేడు జన్మల పుణ్యఫలంగా స్వామి ఖ్యాతిని ఇనుమడింప జేశారు.. అక్కడి నుంచి స్వామి వెనుతిరిగి చూసుకోలేదు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా అంచలంచెలుగా వినుతికెక్కారు. ఏడు శనివారాలు.. స్వామివారి ఆలయంలో ఏడు ప్రదక్షణలు నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీరుస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడంతో రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది. తిరుమల తరహాలో పవిత్రోత్సవాలు, అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవాలు, గోదాదేవి కల్యాణం కోట్లాది రూపాయలతో నిర్వహిస్తున్నారు. నిత్యం ఆలయంలో ఐశ్వర్యలక్ష్మీ హోమం, నిత్యకల్యాణం, అష్టోత్తర పూజలు చేస్తారు.నాడు వడ్డికాసులవాడే..2009కి ముందు స్వామి వార్షికాదాయం రూ.18 లక్షలు ఉండేది. ప్రతి ఏటా మార్చి నెలలో స్వామి కల్యాణం నిర్వహిస్తారు. ఆదాయం అంతంత మాత్రంగానే ఉండడంతో అప్పటి ఈవో, సిబ్బంది రూ.3 లక్షల వరకూ అప్పు తెచ్చేవారట. అనంతరం శిస్తును వసూళ్లు చేసి స్వామి కల్యాణం అప్పులు తీర్చే వారు. ప్రస్తుతం 6-ఏ నుంచి డిప్యూటీ కమిషనరు స్థాయికి ఈ క్షేత్రం చేరుకుంది. వార్షికా దాయం రూ.18 లక్షల నుంచి నేడు రూ.32 కోట్లకు చేరుకుంది. 2023లో డీసీ హోదా దక్కించుకున్న ఈ క్షేత్రం 2026లో రీజనల్ జాయింట్ కమిషనరు హోదాకు చేరుకోనుంది. ఆలయంలో 310 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏటా జీతభత్యాల కింద రూ.6.32 కోట్లు చెల్లిస్తున్నారు.భూములు.. 116 ఎకరాలుతిరుమల తరహాలో స్వామికి దాతలు బంగారు విరాళాలు అందజేస్తున్నారు. ప్రస్తుతం స్వామివారికి 7.421 కిలోల బంగారం ఉంది. వెండి 183.339 కిలోలు ఉంది. స్వామికి 406 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 116 ఎకరాలు మాత్రమే ఆధీనంలో ఉంది. దీని ద్వారా రూ.35 లక్షల ఆదా యం వస్తుంది. మిగిలిన భూమి అన్యాక్రాంతమైనట్టు తెలిసింది.నిత్యాన్నదానంనిత్యాన్న దానం ఉంది. ప్రతి నెలా 1.50 లక్షల మంది భక్తులు స్వామి ప్రసాదం స్వీకరి స్తారు.రూ.40 లక్షలు ఖర్చవుతుంది. అన్నప్ర సాదానికి రూ.11.09 కోట్లు డిపాజిట్లు ఉన్నాయి. రూ.120 కోట్లతో కేంద్రం అందించే ప్రసాద స్కీమ్‌కు ప్రతిపాదనలు చేసి నట్టు ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

## కొరిశపాడు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



**మేదరమెట్ల, మే 4 (నవ భూమి)** కొరిశపాడు ఫ్లై ఓవర్ వద్ద ఆదివారం విషాదకరమైన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో నడుచుకుంటూ వెళుతున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఫ్లై ఓవర్ పై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న మేదరమెట్ల పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, మృతదేహాన్ని గుర్తించే ప్రయత్నం చేశారు. మృతుడు దైవాల రావూరు గ్రామానికి చెందిన గాలి వీరయ్య (55)గా పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**బాపట్ల - నవభూమి :** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని స్పందన హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి దేశ ప్రజలకు భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా డి ఆర్ ఓ గంగాధర గౌడ్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ గంగాధర గౌడ్ , మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు లు మాట్లాడుతూ, కపిల మహర్షి శాపం వలన భస్మ మైన తన ఆరవై వేల మంది పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూరాలీ అంటే గంగా నదిని భూమి పైకి తేవాలి అనే సంకల్పంతో కఠోర దీక్ష చేసి కైలాసం నుండి గంగా నదిని భూమి మీద కు తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కఠినమైన కార్యాలను సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ భగీరథ మహర్షి నీ ఆదర్శంగా తీసుకుంటారు అని తెలియ జేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికులతో పాటు, కలెక్టరేట్ సిబ్బందికి, వికలాంగుల నాయకులు చల్లా రామయ్యకు మరియు పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

## ప్రారంభమైన మోద కొండమ్మ మాలధారణ దీక్షలు



**మాడుగుల మే 4 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో ఆదివారం ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జూన్ 4 వ తేదీన నిర్వహించనున్న నేపథ్యం లో అమ్మవారి మాలధారణ దీక్షలు ఆదివారం ప్రారంభ మయ్యాయి.ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యం లో 40 మంది భక్తులు తొలివిడతగా అమ్మవారి మాల ధరించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి మాలలు ధరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , ఆలయ కమిటీ ప్రతినిధులు , మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దేవర జరుపుకోవాలి

### ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు



**ఎమ్మిగనూరు, మార్చి 04 (నవ భూమి):** ప్రశాంత వాతావరణంలో దేవర ఉత్సాహాలు జరుపుకోవాలని ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు గ్రామస్తులు అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో నందవరం ఎస్ఐ కేశవ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు రూరల్ సిఐ మధుసూదన్ రావు, నందవరం ఎస్ఐ కేశవ మాట్లాడుతూ,ఈ నెల మే 6,7 వ తేదీలలో జరగ బోయే దేవర నందు ఎటువంటి సంఘటనలు జరగకుండా దేవర జాగ్రత్తగా, అనందంగా జరుపుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలదిన్నె గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, దేవర ఉత్సాహ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



అమలాపురం మే4.( నవభూమి ప్రతినిధి) అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రెస్ క్లబ్ లో ఆదివారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఛి ర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ. జిల్లాలోని రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని జిల్లాలో ఆరు లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చిందని కానీ టార్గెట్ పేరుతో 24% అంటే 2 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తున్నారని కోటమ ప్రభుత్వంలో రైతుల కన్నా మిల్లర్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు వాతావరణ మార్పులతో రైతులుకు కంటి మీద కునుకు లేకుండా ఉందని వాళ్లని పట్టించుకునే నాధుడే లేరని అన్నారు నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ధరల స్థిరీకరణ నిధి కింద ఐదు సంవత్సరాలలో 7796 కోట్లు ఖర్చు చేసి ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేశారని .కానీ ఇప్పుడు ధరల స్థిరీకరణ నిధి కింద కేవలం 30 కోట్లు కేటాయించారు అన్నారు తడిసిన ధాన్యాన్ని కూడా గి ట్టుబాటు ధర కల్పించాలని రైతులకు మద్దతు ఇవ్వకపోతే రైతుల వెంట మేము ఉండి వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. వైయస్సార్ సిపి నాయకులు. పినిపే శ్రీకాంత్ పి గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు. విప్పర్తి వేణుగోపాల్. కుడిపూడి సూర్యనారాయణ .మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి. వంగ గిరిజా కుమారి.. గొల్లపల్లి సూర్యారావు.బొమ్మి ఇజ్రాయిల్. తదితరులు పాల్గొన్నారు.

# సంచుల కొరతతోనే రైతులకు ఇక్కట్లు

(భీమవరం–నవభూమి) :రబీలో జిల్లా నుంచి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదికి అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అధికారులు అనుమతి కోరారు. ఇప్పటి వరకు 47,761 మంది రైతుల నుంచి 4.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. రైతు ఖాతాల్లో రూ.980 కోట్లు జమ చేశారు. రూ.48 కోట్లు మాత్రమే బకాయి ఉంది. ఒక్కరోజు వ్యవధిలోనే ఆ సొమ్ము జమ కానుంది. ఈ విషయంలో రైతులు సంతృప్తితో ఉన్నారు. అయితే పాలకోడేరు, పెనుమంట్ర, తణుకు రూరల్ మండలా ల్లో సంచుల సమస్య తలెత్తింది. ప్రధానంగా కౌలు రైతులు సంచుల కోసం ఎదురు చూస్తున్నారు. లక్ష్యానికి మించి ధాన్యం దిగుబడులు రావడంతో ఇచ్చిన సంచులు సరిపోవడం లేదు.జిల్లా అంచనా ఇదే జిల్లాలో ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడానికి 1,48,69,583 సంచులు అవసరం కానున్నాయని ప్రాథమి కంగా అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల్లో 1,11,46,900 సంచులను సిద్ధంగా ఉంచారు. మరో 30 లక్షలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయినా సరే సంచులకు ఇబ్బంది తప్పదంటూ రైతులు ఆందోళనతో ఉన్నారు. ఇప్పటికే రెండు, మూడు మండలాల్లో సమస్య బహిర్గతమైంది. మరో మూడు రోజుల్లో అన్ని రైతు సేవా కేంద్రాలకు అదనపు సంచులను సరఫరా చేయనున్నట్టు జేసీ రాహుల్కుమార్రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోనె సంచులపై ఆందోళన వద్దంటూ ప్రకటించారు.సొంత సంచులు గోవిందా గడచిన రబీలో అకాల వర్షాలు కురిశాయి. రైతులు సొంత సంచులు సమకూర్చుకోవాలని వ్యసాయ శాఖ అధికారులు సూచించారు. మిల్లులకు నేరుగా తరలించాలని నిబంధనలు సడలించారు. అప్పటి వరకు కాటా అయిన తర్వాతే మిల్లుల కు పంపేవారు. రైతులు ధాన్యం అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడ్డారు. వర్షాల వల్ల వారం రోజులపాటు వెసులుబాటు ఇవ్వడంతో రైతులు సొంత సంచుల్లో ధానాన్ని తరలించారు. వాటిని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయలేదు. దీంతో ఇప్పుడు రైతులు తిరిగి సంచులను పొందలేకపోయారు. నష్టాలను చవిచూశారు. ఇప్పుడు చిరిగిన సంచులు ఇవ్వకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సొసైటీల వద్దే వేరు చేస్తున్నారు. మిల్లులకు తిరిగి పంపేస్తున్నారు. అయినా సరే సంచుల ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కౌలు రైతులు ఒకటి, రెండుచోట్ల రోడ్డెక్కారు. మరోవైపు ధాన్యం కొనుగోలు సవ్యంగా పూర్తయ్యేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సంచుల కొరత లేకుండా అధిక దిగుబడులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు చేసినప్పుడే సక్రమంగా సేకరణ పూర్తవుతుంది.సంచులు ఇప్పించండి మహాప్రభో ఆరుగాలం వరి పంటను పండించి కష్టించిన రైతన్నలకు గోనె సంచులు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. పాలకోడేరు మండలంలోని అన్ని గ్రామాల్లోను దాళ్వా మాసూళ్లు చురుగ్గా సాగుతున్నాయి. రాత్రయితే చాలు మబ్బులు పట్టి గాలి, దుమ్ము రావడంతో



రైతులు భయపడుతూనే ధాన్యాన్ని గట్టెక్కించే పనిలో పడ్డారు. అయితే రైతులకు ధాన్యం సంచుల కొరత రావడంతో దిమ్మల మీద, రహదారుల పక్కన ధాన్యాన్ని పోగు చేస్తున్నారు. మోగల్లు, పాలకోడేరు గ్రామాల్లో ఈ కొరత ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి త్వరితగతిన ధాన్యాన్ని పట్టుకునేందుకు సంచులను సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై మండల వ్యవసాయాధికారి నారాయణరావును ప్రశ్నించగా సంచులకు కొంత ఇబ్బందులు ఉన్నాయని, ఒకటి, రెండు రోజుల్లో మండలానికి లక్షా 40 వేల సంచులు వస్తాయని తెలిపారు.ధాన్యం కొనుగోలు చెయ్యాలి : వైసీపీ ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా, రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలని వైసీపీ నాయకులు శనివారం జేసీ రాహుల్కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంటే.. ప్రభుత్వం కేవలం ఆరు లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలుకు నిర్ణయించడం దారుణమన్నారు. ఇప్పటికే ధాన్యంతో తేమ శాతం, ముక్క అవుతుందనే నెపంతో ధాన్యం కొనుగోలు చేయకపోవడం దళారులు, రైస్ మిల్లర్లు అవకాశంగా తీసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని దీనికి కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు పీవీఎల్ నర్సింహరాజు, గూడాల శ్రీహరిగోపాలరావు(గోపి), పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఏలూరులో అలా..ధాన్యం ఇక కొనలేంలక్ష్యం పూర్తయ్యిందని ఏలూరు జిల్లాలో నిలిపివేసిన అధికారులుఇంకా రైతుల వద్ద లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం ఉందని అంచనాకొనుగోలు చేయాలని రైతుల డిమాండ్మారుతున్న వాతావరణంతో బెంబేలుబహిరంగ మార్కెట్లో కొనుగోళ్లు అంతంతమాత్రమే ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు చేయకపోతే ఎలా అని ఏలూరు జిల్లాలో వరి పంట పండించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రబీలో 80 వేల ఎకరాల్లో వరి సాగు జరగ్గా 3.54 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడులు వస్తా యని అంచనా వేశారు. దిగుబడులు అధికంగా రావడం, బహిరంగ మార్కెట్లో కొనుగోళ్ళు అంతంత మాత్రంగానే ఉండడం, ప్రభుత్వం నిర్దేశించు కున్న లక్ష్యం 2.20 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే ఉండ డంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రైతులు పండిం చిన ?ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. సాధారణంగా రబీలో 45 నుంచి 50 బస్తాలు ధాన్యం దిగుబడులు వస్తాయి. అయితే ఈసారి 50 నుంచి 60 బస్తాల వరకు రావడంతో లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిగిలిపో యిందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మిగిలిన ధాన్యం ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.నిడమర్రు, ఉంగుటూరు మండలాల్లో నిడమర్రు/ఉంగుటూరు : ఉంగుటూరు, నిడమర్రు మండలాల్లో పండిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని రైతులు గగ్గోలు పెడుతుండగా.. అధికారులు తమ టార్గెట్ పూర్తయ్యిందని చెబుతున్నారు. నిడమర్రు మండలంలో దాళ్వాలో 6,222 ఎకరాలు ఈక్రాప్ నమోదైంది. దీని ప్రకారం ప్రభుత్వం నుంచి 19,559 మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం కాగా నూరు శాతం పూర్తిచేశారు. పెదనింద్రకొలను, భువ్వనపల్లి, బావాయిపాలెం, అడవికొలను తదితర మరో 1000 టన్నుల వరకు ధాన్యం రైతుల వద్ద ఉండిపోయింది. ఈ విషయమై వ్యవసాయశాఖాధికారిణి గీతాదేవిని సంప్రదించగా తమకు ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ నూరు శాతం పూర్తయిందని, అదనంగా మరో వెయ్యి టన్నుల కొనుగోలుకు అనుమతి కోరామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే కొనుగోలు చేస్తామన్నారు. ఉంగుటూరు మండలంలో దాళ్వా పంట విస్తారంగా పండింది. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 74 వేల మెట్రిక్ టన్నులు పూర్తవడంతో చిన్న, సన్న కారు రైతాంగం సంచుల కోసం రైతు సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండలంలో ఇంకా 23 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కల్లాల వద్ద నిల్వ ఉన్న విషయమై రైతు నాయకులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ధర్మరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సంబంధిత శాఖ మంత్రి ద్వారా కలెక్టర్, జేసీ దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. కాగా ప్రస్తుతం మూడు వేల టన్నుల ధాన్యాన్ని కొనేందుకు అంగీకరించినట్టు మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాగుపాడు, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, కాకర్లమూడి, బొమ్మిడి ఉప్పాకపాడు, రావులపర్రు తదితర గ్రామాల్లో రైతులు తమ ధాన్యం అమ్మేందుకు నిరీక్షిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు వ్యాపారులు ధాన్యం ధరను తగ్గించి రూ.80 నుంచి రూ.100ల వరకు తక్కువకు కొంటున్నారని రైతులు వాపోతున్నారు.కాగుపాడుకు చెందిన రైతులు దాసి రాజు, వైబోయిన ఆదినారాయణ తదితరులు తమ ధాన్యం అమ్మేందుకు ఆందోళన చెందుతున్నారు.

## ఘాటి రోడ్డు మోద కొండమ్మకు శతమానాలు విరాళం



**మాడుగుల మే 4 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఘాటి రోడ్డు జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి హల్వా షాప్ ఓనర్ దాసరి భీమ రాజు దంపతులు అమ్మవారికి శతమాణాలు విరాళంగా సమర్పించి , ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ప్రతినిధులు పుట్టా బలరాం , కొట్ని శ్రీను , దంగేటి వాసు , వర్తక సంఘం సభ్యులు , లంక రాజు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ యుజిపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**బాపట్ల–నవభూమి:**బాపట్ల జిల్లా చిరాలలో,నీట్ యు.జి.పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చీరాల యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ యూజీ 2025 పరీక్షా కేంద్రాలకు ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను, పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన గదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క గదికి 24 మంది విద్యార్థుల చొప్పున కేటాయించడమైనదని అన్నారు. యార్లగడ్డ అన్నపూర్ణంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంలో 240 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 235 మంది విద్యార్థులు హాజరుకాగా, 5 మంది గైర్హాజరైనట్లు, అదేవిధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రంలో 176 మంది విద్యార్థులను కేటాయించగా 169 మంది విద్యార్థులు హాజరయ్యారని 7 మంది గైర్హాజరు అయినట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు. నీట్ యూజీ పరీక్షా సరళి ని అయన అడిగి తెలుసుకున్నారు. పరీక్ష ముగిసిన తర్వాత తీసుకునే చర్యలపై ఆయన అధికారులను ఆరా తీశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో నీట్ యు. జి పరీక్ష జరిగిందని,అధికారులు పకడ్బందీగా పరీక్షను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు మరియు నీట్ యూజీ నోడల్ అధికారి మృదుల, చీరాల తాసిల్దార్ గోపాలకృష్ణ, డి ఎల్ డి ఓ పద్మావతి, కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు తదితరులు ఉన్నారు.

## గొట్టిపాటి శ్రీకృష్ణ కుటుంబానికి పరామర్శ



**బాపట్ల – నవభూమి :** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి గొట్టిపాటి లక్ష్మీ నారాయణ పెద్ద కర్మకు హాజరై లక్ష్మి నారాయణ చిత్రపటానికి జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్లు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి మహేష్, చిలకల సురేంద్ర, గరిగంటి శ్రీనివాసరావు,దేగల అజయ్, అంకిరెడ్డి అనూష్, పెదమల్లు గంగరాజు, సాయి రాంబాబు, దాసరి వినోద్, కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, సంగీత ఏసోబు, దండుప్రోలు కిషోర్, తదితరులు నివాళులర్పించారు.

## కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అండ

**రాజంపేట– నవభూమి :**పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని రాజంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య పేర్కొన్నారు. మండలంలోని ఆకేపాడు ప్రాంతంలో అవకాశవాదులు పెత్తనం చెలాయిస్తున్నారని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన తమను గుర్తించాలని కార్యకర్తలు సుబ్బనరసయ్యకు తెలియజేశారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ కార్యకర్తలకే ప్రాధాన్యత తప్ప అవకాశవాదులకు కాదని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ప్రా ధాన్యం ఇస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ నవ్వుల దినోత్సవం

**పోలవరం–నవభూమి) :**మనకున్న కొద్దిపాటి జీవితంలో ఎవరు, ఎప్పుడు, ఎలా చనిపోతారో తెలియడం లేదు. గ్యారెంటీ లేని ఈ జీవనంలో ప్రతి ఒక్కరూ తమకున్న కొద్దిపాటి సమయంలో మానసిక ప్రశాంతతతో సంతోషంగా ఉండాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. మనస్ఫూర్తిగా నవ్వుతుంటే హైపర్టెన్షన్ (బీపీ) వంటి రోగాలు ధరిచేరవు. మనకొచ్చే చాలా రకాల మానసిక రుగ్మతలు, బీపీ, ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జిటీ, ఇన్సోమియా, మైగ్రేన్, తలనొప్పి వంటి సమస్యలు నవ్వడం వల్ల దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఊహ తెలియని పిల్లలు రోజుకి 300 నుంచి 400 సార్లు నవ్వుతారంటే ఆశ్చర్యం కలగక మానదు. మహిళలు 50 నుంచి 60సార్లు నవ్వుతారు. పురుషులు కనిష్టంగా ఎనిమిది సార్లు, గరిష్టంగా 20సార్లు మాత్రమే నవ్వుతారు. పౌరులందరూ రోజుకీ కనీసం 30 సార్లు నవ్వితేనే పూర్తి ఆరోగ్యంగా ఉంటారని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.లాఫింగ్ క్లబ్తో నవ్వులు బహిరంగ ప్రదేశాలలో ప్రజలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని నవ్వడమే లక్ష్యంగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. నవ్వుల యోగా ఉద్యమం ద్వారా 105 దేశాలలో సుమారు ఆరు వేల లాఫింగ్ క్లబ్లు ఏర్పాటు చేసి నవ్వుల యోగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఉదయం కానీ, సాయంత్రం కానీ హాస్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కామెడీ బిట్స్, హాస్య నాటికలు, కామెడీ డైలాగ్స్ వంటివి ప్రదర్శన చేస్తారు.ఆయుష్షును పెంచే ఔషధం నవ్వేనవ్వు ఆయుష్షును పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. హాయిగా నవ్వుకోవడం ద్వారా మనిషిలో మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం కుదుట పడుతుందని తద్వారా ఆయుష్షు వృద్ధి చెందుతుం టున్నారు. ప్రశాంతంగా నవ్వుకోవడం ద్వారా హార్మోన్లు విడుదలై వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది. రక్త ప్రసరణ వృద్ధి చెందుతుంది. నేడు అనేక కార్పొరేట్ కంపెనీలు తమ మేనేజర్లు వృత్తి నిర్వహణలో చిరునవ్వుకు ప్రాధాన్యత ఇవ్వమని సూచిస్తున్నాయి. నవ్వుతూ పనిచేయించుకోవాలని తద్వారా మంచి ఫలితాలు వస్తాయని వ్యక్తిత్వ వికాస నిపుణులు మేనేజర్లకు తెలియజేస్తున్నారు. ప్రతి రోజూ కనీసం 15 నిమిషాల పాటు నవ్వాలని తద్వారా 40 కేలరీల శక్తి విడుదలవుతుందని, ఇది 40 నిమిషాల గాఢనిద్రతో సమానమని నిపుణులు తెలియజేస్తున్నారు. విచిత్ర మేమిటంటే మన ప్రమేయం లేకుండా మనకు నవ్వు తెప్పించే వాయువు ఒకటుంది. అదే నైట్రస్ఆక్సైడ్ దీనినే లాఫింగ్ గ్యాస్ అని కూడా సరదాగా పిలుస్తారు.గోదారోళ్ల వెటకారం..గోదారోళ్ల వెటకారంతోనే నవ్వులు పువ్వులు పూయిస్తారు. గోదావరి యాసలో వెటాకారమైన మాటలతో సున్నితమైన హాస్యాన్ని పండిస్తారు. ఓరేయ్ నువ్వు చాలా గొప్పోడువి రా.., మహాగొప్పపని చేశావులే.. మంచోడువిరా... పెద్ద అమాయకుడువిరా.. అంటూ వ్యాఖ్యలతో కామెడీ పండిస్తుంటారు.కామెడీ కింగ్స్ మనవాళ్లే..గోదారి భాష, యాసలోనే కామెడీ ఉందనే మన రచయితలు, డైరెక్టర్లు తమ సినిమాలలో గోదావరి భాషను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రఖ్యాత హాస్య దర్శకులు జంధ్యాల, ఈవీవీ సత్యనారాయణ, రేలంగి నరసింహారావు మన ప్రాంతం వారే. సినిమా ఇండస్ట్రీలో కామెడీ కింగ్స్గా పిలువబడే హాస్యనటులంతా గోదావరి జిల్లా వారే. నాటితరంలో హాస్యనటులు అల్లూ రామలింగయ్య, రేలంగి, రాజబాబు తెలుగు సినిమాల్లో కామెడీ పండించి నవ్వుల పువ్వులు పూయించారు. నేటితరంలో బ్రహ్మానందం, సునీల్, ఎంఎస్ నారాయణ, ఆలీ, గెటప్ శ్రీను మొదలగు వారంతా హాస్యానికి కేరాఫ్ అడ్రస్గా నిలుస్తున్నారు.నవ్వుతో పాజిటివ్ ఎనర్జీనవ్వు మనలో పాజిటివ్ ఎనర్జీ క్రియేట్ చేస్తుంది. నవ్వించే వ్యక్తిని ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. మనకు ఇష్టమైన వ్యక్తులను కలిసినప్పుడు సాధారణంగానే మన పెదాలపై చిరునవ్వు సంబవిస్తుంది. ఒకప్పుడు కామెడీ సినిమాలు ప్రత్యేకంగా వచ్చేవి. నేడు వచ్చే ప్రతి సినిమాలోనూ కామెడీ ట్రాక్ నడుస్తూ సినిమా ప్రేక్షకులకు నవ్వులను అందిస్తున్నారు. నవ్వు వల్ల శరీరం దూప్మిన్, చెరటమిన్, ఎథోర్ఫిమిన్ అనే హార్మోనులు విడుదల అవుతాయి. చివరకు హెచ్స్మయిల్ (దొంగ నవ్వు) వల్లసైతం శరీరంలో 10 నుంచి 12 మజిల్స్ యాక్టివవుతాయి. హాపీ హార్మోన్స్ విడుదలవుతాయి. అదే మనస్ఫూర్తిగా నవ్వితే శరీరంలో 43 మజిల్స్ యాక్టివ వుతాయి. నిత్యం హాయిగా నవ్వడం ద్వారా గుండెపోటు ప్రమాదాలు తగ్గుతాయి. అంతే కాకుండా ఎక్కువగా నవ్వే వారు మిగిలిన వారికంటే సుమారు ఎనిమి దేళ్లు ఎక్కువ కాలం జీవిస్తారని పలు సర్వేల్లో వెల్లడైంది.నవ్వుల దినోత్సవం చరిత్ర ఇలా..ప్రతిఒక్కరికీ నవ్వు ప్రాముఖ్యతను తెలపడం కోసం ప్రపంచవ్యాప్తంగా మేనెల తొలి ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. నవ్వు ద్వారా సోదరత్వం, స్నేహం, చైతన్యం పెంచడమే దీని ఉద్దేశ్యం. ప్రపంచ నవ్వుల దినోత్సవం మొదటిసారిగా 1998 జనవరి 10న దేశంలోని ముంబైలో జరిగింది. నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించిన డాక్టర్ మదన్ కటారియా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సుమారు 15వేల మంది హాజరయ్యారు. విదేశాలలో తొలిసారి 2000 జనవరి 9న డెన్మార్క్ రాజధాని కోపెన్హెగన్లో నిర్వహించిన ఈ నవ్వుల దినోత్సవ కార్యక్రమానికి రికార్డుస్థాయిలో 25వేల మంది హాజరు కాగా గిన్నిస్ బుక్లో రికార్డయింది. జనవరిలో చలి ఎక్కువగా ఉంటుందనే హాస్య ప్రియుల కోరిక మేరకు లాఫ్టర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీనిని మే మొదటి ఆదివారం జరుపుకోవడం ప్రారంభించింది.నవ్వుతో మానసిక సమస్యల పరిష్కారంనవ్వు మన శరీరంపై సానుకూల ప్రభావం చూపెడు తుంది. హృదయనాళాల పనితీరును పెంచుతుంది. నవ్వు అనేక మానసిక సమస్యలను పరిష్కరిస్తుంది. ప్రతి ఒక్కరూ రోజూ కొంతసమయం ఆహ్లాద కరంగా గడపడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. నవ్వు మనిషికి దేవుడిచ్చిన అద్భుత వరం. దాన్ని మనసారా ఆస్వాదిద్దాం.ధనంకంటే నవ్వే గొప్పది ధన కనక వస్తు వాహనాలు ఎన్ని ఉన్నా కలగని తృప్తి నవ్వు వల్లే సాధ్యం. కాలిగోటి నుంచి శిరోజాల వరకూ మనుసులను ఆనందింప చేసేది ఆరోగ్యంగా ఉంచేది నవ్వు మాత్రమే. నిండు మనస్సుతో నవ్వండి నవ్వించండి.

## అట్టడుగున 74,530 కుటుంబాలు

**ఒంగోలు–నవభూమి :**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 సర్వేలో అట్టడుగు స్థాయిలో జిల్లాలోని 74,530 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. వాటి ఆర్థికాభివృద్ధికి దాతల సాయంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉంది. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విదితమే. వివిధ సామాజిక, ఆర్థిక అంశాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం యూనిట్గా పీ4 సర్వేను నిర్వహించింది. అందులో మొత్తం 27 అంశాలపై ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ఆ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అంచనా వేశారు. అందులో అట్టడుగు స్థాయిలో ఉన్న 20శాతం కుటుంబాలను పీ4 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఉగాది పర్వదినం రోజున అమరావతిలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్లు ప్రారంభించారు. పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల అభివృద్ధి లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన పేద కుటుంబాలను బంగారు కుటుంబంగా, అందుకు సహకరించే దాతలను మార్గదర్శిగా నామకరణం చేశారు.వచ్చే ఉగాదికి పూర్తి ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ఒకస్థాయికి ఈ కార్యక్రమాన్ని చేర్చి వచ్చే ఏడాది ఉగాది నాటికి పూర్తిస్థాయి ఫలితాలు అందేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. పీ4 సర్వే ఆధారంగా ఆయా జిల్లా, మండలం, సచివాలయం వారీగా పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల జాబితాలను ప్రకటించింది. ఆ ప్రకారం జిల్లాలో 74,530 కుటుంబాలను పీ4 కార్యక్రమం కింద ఆర్థికంగా అభివృద్ధి చేయాలి. అందుకు సంబంధించిన జాబితాలు జిల్లా యంత్రాంగానికి అందాయి. జిల్లాలోని 38 మండలాల్లోని సచివాలయాల పరిధిలో 5.89 లక్షల కుటుంబాలను యంత్రాంగం సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఆ ప్రకారం ఆర్థికంగా వెనుకబడి ఉన్న 20శాతం చూస్తే సుమారు లక్షా 20వేల కుటుంబాలు ఆర్థిక సహకారం అందించాలి. అయితే 74,550 కుటుంబాల జాబితాలను పంపించారు.

## వీరయ్యచౌదరి హత్యకు పక్కా పథకం

**ఒంగోలు–నవభూమి:**కిరాయి హంతకులను వినియోగించి పక్కా పథకం ప్రకారం టీడీపీ నేత వీరయ్యచౌదరిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఇసుక వ్యాపారి నెలరోజుల ముందుగానే మహారాష్ట్రలోని బలార్షాలో ఇల్లు అద్దెకు తీసుకున్నట్లు తెలుస్తోంది. హత్య జరిగే సమయంలో ఇసుక వ్యాపారి.. వీరయ్యచౌదరి కార్యాలయం ఎదురుగా కారు పార్కు చేసుకొని హంతకులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. హత్యకు ముందు వీరయ్య తన కార్యాలయంలో కూర్చొని ఉన్న ఫొటో దుండగులకు చేరినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ ఫొటో హంతక ముఠాకు ఎలా చేరింది అనే కోణంలో విచారణ చేస్తున్నారు. కిరాయి హంతకులకు నేరచరిత్ర ఉండటంతో వారికి అనేక రకాలుగా ఇసుక వ్యాపారి సహకరించి హత్య చేసేందుకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. హత్యలో పాల్గొన్న హంతకులు పొరుగు జిల్లాలో నివాసం ఉంటున్న గృహాలను హత్యకు ముందు రెండురోజుల క్రితం ఖాళీ చేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం.వీరయ్య హత్య తర్వాతే ఇసుక వ్యాపారి పరారీ హంతకులు ఇద్దరూ రెండు నెలల ముందు నుంచే ఒంగోలులో మకాం వేశారు. ఎప్పటికప్పుడు వీరయ్యచౌదరి కదలికలను గమని స్తూ ఉన్నారని తెలిసింది. హత్య చేసిన తరువాత ఎటు వైపు పరారవ్వాలన్న అంశాన్ని స్పష్టంగా నిర్ధారించుకున్నారు. హత్యకు వారంరోజులు ముందుగా వారికి మరో ఇద్దరు తోడయ్యారు. ముందుగా రచించుకున్న పక్కా పథకాన్ని ఇసుక వ్యాపారి అమలు చేశారు. వీరయ్య చౌదరి మృతిచెందిన తర్వాతనే అతను ఒంగోలు నుంచి పరారైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

# జిల్లాలో ఐదు ఇసుక స్టాక్ పాయింట్లు

(**ఏలూరు–నవభూమి:**జిల్లాలో వర్షాకాలం అవసరాలకు ఇసుక నిల్వలను సిద్ధం చేసేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయి. ప్రతీ నియోజకవర్గ పరిధిలో ఇసుక స్టాక్ పాయింటు అందు బాటులోకి తీసుకురావడానికి అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని తాడి పూడి ఇసుక రీచ్ నుంచి మన జిల్లాకు కేటాయించిన ఏడు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రవాణా చేయడా నికి టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేశారు. అక్కడ నుంచి నియోజకవర్గస్థాయి ఇసుక స్టాక్ పాయింట్లకు వాహనాలను కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాలని రవాణాశాఖ అధికారులను ఇటీవల కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ఇసుక డిమాండ్, రుతుపవనాలు సమీస్తు న్న దృష్ట్యా ఇసుక కొరత నివారించేందుకు తాజాగా చేబ్రోలు, చొదిమెళ్ల, చింతలపూడి, కైకలూరు, నూజివీడులో స్టాక్ పాయిం ట్లను సిద్ధం చేశారు. ఇక్కడకు తాడిపూడి నుంచి ఇసుక రవాణాకు వాహనాలను సమకూర్చేందుకు సీల్డ్ టెండర్లను ఆహ్వానించారు. వీటి గడువు శనివారం సాయంత్రంతో ముగిసింది. వీటిని సోమవారం తెరిచి, నిర్వాహకులను అప్పగించనున్నారు. ఈ నెల 15 నుంచి ఇసుక నిల్వలను తాడిపూడి నుంచి మన జిల్లాకు తరలించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.